మెరుపులో చెరుపు

పోతుకూచి సాంబశివరావు

శ్రీనివాసరావు కారు నడుపుకుంటూ గారేజి బయటకు వచ్చాడు. మలుపులో కారు మెల్లిగా డ్రైవ్ చేసుకుంటూ జనం అడ్డు తప్పించుకుంటూ మెల్లిగా పోనిచ్చాడు. ఇంతలో ఎవరో యువతి ఎదురుగా కారు ఆపమని సైగ చేసింది.

"మిస్టర్ నన్ను రైల్వేస్టేషనుదాకా దింపగలరా?"

ఆ అపరిచయ యువతి ప్రశ్నించడం శ్రీనివాసరావుకు ఆశ్చర్యం కలిగింది. ఎక్కించుకుందామంటే తనకోసం రోడ్డు మీద నిలుచున్న అపర్ణ జ్ఞప్తికివచ్చి తటపటాయించాడు.

"నేను స్టేషనువైపు వెళ్లడంలేదండీ!" అన్నాడు శ్రీనివాసరావు.

"మరెటువైపు వెడుతున్నారు?"

"బజారువైపు" అనాలోచితంగా అన్నాడు శ్రీనివాసరావు.

"ఫరవాలేదు బజారుదగ్గర దింపండి — చాలు."

ఇంక కాదనలేక ఆమెను వెనుకసీటులో కూర్చోమన్నాడు. ఇంతలో కారు కదలగా రోడ్డుమీద ఉన్న అపర్ణ మామూలుగా వచ్చి కారుముందు సీటులో శ్రీనివాసరావు ప్రక్కన కూర్చుంది.

ఒక క్షణం కారులో మరొక యువతి కనిపించడంవల్ల ఈర్ష్య కలిగి, "ఎవరు" అంది అపర్ణ ప్రశ్నార్థంగా. "ఎవరో బజారుదాకా లిఫ్టు యిమ్మంటే సరే అన్నాను." అన్నాడు శ్రీనివాసరావు ముభావంగా. అయితే అపర్ణ మనస్సు సమన్వయం పొందలేదు. కానీ ఆ క్రొత్త యువతి ఎవరితో మాట్లాడలేదు.

శ్రీనివాసరావు, అపర్ణ వివిధ విషయాలు ఏవో చర్చించుకుంటున్నారు. ఇంతలో అపర్ణ దిగవలసిన స్థలం వచ్చింది —

"ఆమెను ఎక్కడ దింపుతారు?" అంది అపర్ణ అసూయా దృక్కులతో.

"మీరేమీ అనుకోకండి— దిగమంటే దిగిపోతా" అంది ఆ క్రొత్త యువతి— అపర్ణ వైపు దీర్ఘంగా చూస్తూ.

"క్షమించండి — ఆ పుద్దేశ్యంకాదు. బజారు ముందేగా! అలాగే వెడుతున్నా — అక్కడ దింపేస్తా! అన్నాడు" శ్రీనివాసరావు.

అపర్ణ కారుదిగిపోయి రుసరుస నడిచిపోయింది.

ఆమె పలకరించింది. "మీ పేరు" చెప్పాడు శ్రీనివాసరావు.

"మీపేరు ఎక్కడోవిన్నా... నాటకాలలో మీరు నటిస్తూంటారా?"

"అవును."

ఒకసారి మిమ్మల్ని రవీంద్రభారతిలో చూశాను — ఏదో నాటకంలో అంది ఆ యువతి.

"అలాగా! మీకు నాటికలంటే యిష్టమా? మీ పేరు? ఏం చేస్తూంటారు?" అన్నాడు శ్రీనివాసరావు.

"నా పేరు లత—ఎం. ఏ. చదువుతున్నా నాకూ నాటకాలంటే యిష్టం — అదేకాదు నేనూ నటిస్తా కాలేజీలో..." ఆమె అర్ధస్ఫోరకంగా ముగించింది.



వెఁరఁపులో చెరఁపు

"చాలా బాగుంది— మీ పరిచయం నాకు అదృష్టం— మా నాటకాల్లో నటిస్తారా? నాకో మంచి నటి కావాలి" అన్నాడు శ్రీనివాసరావు.

"తప్పకుండా... కాని యిప్పుడు కాదు చదువు అయిపోయాక అంది లత.

"మళ్లీ మీరు కనిపిస్తారా!" అంటూ శ్రీనివాసరావు తన ఫోను నెంబరు. చిరునామా లతకు యిచ్చాడు.

"ఇంక ఆపండి కారు" అంది లత.

"ఇక్కడేనా దిగిపోవడం? మీ యిల్లెక్కడ! అక్కడ దింపుతా" అని యింకా ఆసక్తి చూపించాడు. లత కిలకిలా నవ్వింది అతని ఆసక్తి గమనించినట్లు.

"అవసరం వచ్చినపుడు చెబుతాను— నేను ఎక్కడ వుండేదీ" అంటూ నవ్వుతూ దిగిపోయింది లత.

శ్రీనివాసరావుకు యీ పరిచయం చిత్రంగా వుంది. లతమీద ఆసక్తి పెరిగింది. స్ఫురద్రూపి, అందమైన శరీరం— లత ఆకారంలో ఉత్తమ లక్షణాలు కనిపించాయి. ఆమెను తన నాటకాలలో ఎల్లాగైనా చేర్పించి ఆమె విలువకు తగిన ప్రతిఫలం అందివ్వాలనుకున్నాడు— కాని ఆమె కలిస్తే గాని— ఇది ఎలా సాధ్యం?— శ్రీనివాసరావు చింతాక్రాంతుడైపోయాడు— బహుశా ఇది కలయేమో అనుకున్నాడు.

పనులమీద ఇంక తిరగాలనిపించలేదు— అటూ ఇటూ కాస్త పని ముగించుకొని ఆలోచనతో ఇంటికి వచ్చేశాడు శ్రీనివాసరావు అపర్ణ ఆలోచన వచ్చింది. ఆమె తన్ను పెళ్లి చేసుకోవాలని ఎంతో ఆశతో వుంది. అపర్ణ లతకంటె అందగత్తె. కాని లత తన ప్రజా జీవితానికి, నాటక రంగానికి పనికివచ్చే విద్యావంతురాలు. లత మళ్ళీ కనిపిస్తే బాగుంటుందనుకున్నాడు. ఒంటరిగా నడుం వాల్చాడు మంచంమీద భోజనం ముగించుకుని... అపర్ణతో వివాహమయితే యీ ఏకాంతంపోయి సందడి పెరగవచ్చు. అని నవ్వుకున్నాడు శ్రీనివాసరావు.

టెలిఫోన్ మ్రోగింది.

"హల్లో" స్త్రీ కంఠం.

శ్రీనివాసరావు, "ఎవరు" అని ఆశ్చర్యపోయాడు.

"గుర్తుపట్టలేదా మిష్టర్"

శ్రీనివాసరావు తబ్బిబ్బైపోతున్నాడు ఇంత రాత్రి తనకోసం ఫోనుచేసే నారీలలామ ఎవరూ అని—

". నేనే. . మీ నాటకాలలో చేరాలనే నటిని—" అని కిలకిల నవ్వింది. శ్రీనివాసరావుకి అర్థం అయింది

"లతా? ఎక్కడినుంచి?"

"మా యింటినుంచి!"

"మీ ఫోన్ నెంబరు?"

"అంత కంగారెందుకు— తరవాత చెప్తా"

"ఏమిటి విశేషాలు"

"ఏముంది— మా అక్క, బావ,సినిమాకి వెళ్లారు— ఇంట్లో చంటి, పెంటి భోంచేసి పడుకున్నారు. మరి నే నెవరితో మాట్లాడేది— అందుకు మీకు ఫోనుచేశా!"

"వెరీగుడ్" అన్నాడు శ్రీనివాసరావు

"మీరు గుడ్లు తింటారా?" అంది లత.

"అదేమిటి — ఆ మాటెందుకు?"

"మీరన్న మాటేగా—గుర్తువచ్చి అడిగా నాకు ఆమ్లెట్లు చాలా యిష్టం రోజూ వో గుడ్డు గుటకాయస్వాహా చేస్తాను." కిలకిల నవ్వింది లత.

"ఆలాగా—నాకు మరోరకమైన గుడ్లు యిష్టం—అవి పగులగొట్టి గుంజతో చట్నీ చేసి తింటా" అన్నాడు శ్రీనివాసరావు

"అవేం గుడ్లండీ?" అంది లత ఆశ్చర్యంగా.

"అవే—వెలక్కాయలు" పకపక నవ్వాడు శ్రీనివాసరావు.

"మీరు ఏనుగా? వెలగపండు గుంజా తినేసి డొక్క వదలగలరా!" మళ్లీ నవ్వింది లత.

"గుంజా —డొక్క — రెండూ తినాలని వుంది." శ్రీనివాసరావు ఛలోక్తి నర్మగర్భంగా తోచింది లతకు.

"మీకు పెళ్లి అయిందాండి" లత ప్రశ్న.

"లేదు."

"ఆలాగా—నాకు ముగ్గురు పిల్లలు."

"నాతో ఛలోక్తి ఆడుతున్నారా!"

"లేదండీ! నిజం" పకపక నవ్వింది లత.

రచయితలకు మనవి

స్థానికంగా వున్న రచయితలు, కార్టూనిస్టులు కూడా మా కార్యాలయానికి వచ్చి వారి రచన లందజేస్తున్నప్పుడు వాటితోపాటు స్వంత చిరునామా గల స్టాంపులంటించిన కవరు పెట్టడం అవసరం —సం.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి

డా॥ దేవర, ఫోన్ 551, మార్వాడి గుడివద్ద, తెనాలి. బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

WHEN NATURE FAILS

H New Super eight మరింతఎత్తు, పొడుగు కాగలరు (2మండి 8అం. వరకు పూచీ) మీరు పొడుగు పెరగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popular people. 1 Phail (20 T A. B. S.) Rs. 7.50 advance By M. O. 3 Phails(60Tabs) Rs. 15/- money order by advance.

M/S. VICTORIA COMMERCIAL COY, Beat No. 1, Ambala Cantt-133001 (N.I.) Correspond in English (AMW/9/77)

ప్రతివారు చదవదగ్గ నవలలు

జీవన మాధురి	—శ్రీమతి హాజరా	7–50
బంగారు తల్లి	—చిట్టిబాబు	7–50
చిత్రమైన జీవితం	,,	7–50
వీధిమనుషులు	—మురయూ	7–50

ఒకేసారి పై పుస్తకములన్నీ తెప్పించుకొనువారు రు. 22/– M.O. చేసిన రిజిష్టరు పోస్టులో పంపగలం. V.P.P. పద్ధతి లేదు.

శ్రీ కవితా పబ్లికేషన్స్,
విజయవాడ—520002.

వేఃరఃపులో చెరుపు

"ఛ! మీ వయసు చూస్తే పెళ్లి కానట్లుంది."

"పైకి అలాగే వుంటాను — పెళ్లి అయిన మాట నిజం — అయితే ప్రస్తుతం నేను ఒంటరిగానే వుంటున్నా"

"పిల్లలతోనో ?"

"కాదు ! అక్కపిల్లలతో" మరీ నవ్వింది లత.

"నా కంతా అయోమయంగా వుంది "

"సరిలెండి ! ఈ సారి చెబుతాను కథ వివరంగా !" ఇంకా విశేషాలు

"ఏమీ లేవు—మీ ఫోను నెంబరు చెప్పారు కాదు "

"అవసరమైతే చెబుతాగా ఇదిగో ఫోన్ పెట్టేస్తున్నా" లత కంగారుగా ఫోన్ పెట్టేసింది

అంతా కలగా తోచింది శ్రీనివాసరావుకు.

నాలుగు రోజుల తరువాత.

లత వెతుక్కుంటూ తనింటికి వచ్చింది. తన పోర్షన్‌లోకి ప్రవేశించి అంతా చోద్యంగా చూస్తోంది. అది బ్రహ్మచారి కొంపలాగ, అంతా చిందర వందరగా పడివున్న పరిస్థితి చూసి, ముక్కు మూసుకుని కుర్చీలో చతికిలపడింది.

"మీరొస్తారని తెలియదుగా— లేకపోతే— శుభ్రంగా పెట్టివుంచేవాడిని."

"అలాగా ! మీకు శుభ్రం అక్కర్లేదా ! అంతా ఇతరులకేనా."

"అవును" నవ్వాడు శ్రీనివాసరావు.

లత కబుర్లలో పడింది ఒకరికొకరు తమ నిజ కథలు చెప్పుకున్నారు. లత మాటలు నమ్మక తప్పలేదు శ్రీనివాసరావుకు ఈ గజిబిజి గదిలో కూర్చునేకంటే, దూరంగా ఎక్కడికైనా పోయి కాస్త చల్ల గాలి పీల్చుకోవచ్చుగా ! లత సూచించింది. శ్రీనివాసరావు, లత కారులో పార్కుకు పోయి కూర్చున్నారు. వేరుసెనగలు, ఐస్ క్రీమ్స్, బఠానీలు యింకా ఒక్కొక్కటి తింటూ తమ కాలేజీ చదువులు, చిన్నతనం కథలు—యింకా ఎన్నో నెమరు వేసుకున్నారు కబుర్లతో కేరింతలతో చాలా సన్నిహితమై పోయారు.

లత, తన యం. ఏ. పరీక్షలు వ్రాసి, ఆవూరు విడిచి హటాత్తుగా వెళ్లిపోయింది వెళ్లాక ఒక వుత్తరం వ్రాసింది. తాను శ్రీకాకుళంలో వున్నానని— కాని చిరునామా యివ్వలేదు శ్రీనివాసరావు మనస్సు చిక్కుల్లో పడింది. ఆమె గురించి ఆలోచనలు పెరిగాయి కాని ఏం లాభం లత తనంతట తాను కలిస్తేగాని ప్రయోజనంలేదు

ఒకరోజు హఠాత్తుగా లత పెట్టె, బెడ్డింగులతో యింటికి వచ్చేసింది శ్రీనివాసరావుకు ఆశ్చర్యం వేసింది అలావచ్చి తన ఒంటరివాసంలో చేరిపోవడం — శ్రీనివాసరావుకు ఉక్కిరిబిక్కిరి అయింది. ప్రక్కింటి వారి ప్రశ్నలకు, ఇంటి యజమానుల సందేహాలకు తగు సమాధానాలు చెప్పలేక పోయాడు. మెల్లిగా లతకు ఉద్యోగం యిప్పించి దూరంగా ఒక గది అద్దెకు చూపించి ఆమెను మెల్లిగా పంపాడు — అయినా లత రాకపోకలు సవ్యంగానే వున్నాయి.

లతను శ్రీనివాసరావు నాటకాలలోకి దింపాడు. క్రొత్తగా కొంత బిడియపడినా, లత పూర్వ నాటకానుభవం పుంజుకొని ఆరి తేరింది. రెండు నాటకాలలో నాయికగా నటించి ప్రేక్షకుల మన్ననలు పొందింది.

ఒకరోజు ఈశ్వరుడు నాటకాన్ని చూడడానికి వచ్చి..."మీరు సినిమాల్లో నటిస్తే యింకా రాణిస్తారు" అన్నాడు.

"నాకు సినిమాల్లో నటించడం చాలా యిష్టం" అంది లత.

ఇంక ఈశ్వరుడు ఆమె వెంట పడ్డాడు ఆమె ఈశ్వరుని అరిచేతిలో వైకుంఠం చూసి సమ్మోహితురాలైంది — ఎలాగైతేనేం శ్రీనివాసరావుకు తెలియకుండా రెండు సినిమాల్లో ఎక్స్‌ట్రావేషం వేసింది దానితో లత త్వరలో తాను సినీతార కాబోయే ఆలోచన లోకంలో విహరింప సాగింది.

ఒకసారి శ్రీనివాసరావు తన క్రొత్త నాటకం రోజున నటించడానికి రిహార్సలుకు రమ్మంటే "డబ్బెంత యిస్తారు" అని వ్యాపార సరళిలో అడగడం శ్రీనివాసరావుకు చాలా బాధ కలిగింది. దానితో శ్రీనివాసరావుకు లతకు భేదాభిప్రాయాలు అగాధంగా మారి, వారిని దూరంచేసాయి.

లత నటించిన సినిమాలు రెండేళ్లయినా బయట పడలేదు. డబ్బు తక్కువయిందనీ, పాటలు యింకా చిత్రీకరించలేదనీ ఏదో

నమస్కారాన్ని గురించి

ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

చిన్నవాళ్లు పెద్దవారికి నమస్కారం చేస్తే పెద్దలు పిన్నలను దీవించడం సంప్రదాయం అయితే యిది పరిచితుల విషయంలోనే ఎక్కువగా కానవస్తుంది. కొత్తవారు తమకంటే వయసులో కాస్త చిన్నవారయినా వారికి నమస్కారం చెయ్యడం ఉన్నది జాబులలో అపరిచితులైన చిన్నవారికి నమస్కారం చెప్పడం అందరూ ఎరిగినదే!

పరిచితులైన చిన్నవారికి పెద్దవాళ్ళు నమస్కారం చేస్తే తప్పుగా భావిస్తారు. అలా నమస్కరించడం శపించినట్లున్నూ, తమపైని కోపాన్ని వ్యక్తం చేస్తున్నట్లున్నూ అనుకొంటారు ఇకపోతే చిన్నవాళ్లు పెద్దవారికి నమస్కారం చెయ్యకపోతే అగౌరవపరిచినట్లు అనుకుంటారు.

కొన్ని యేండ్ల క్రిందట ఒక పత్రికలో ఈ నమస్కారాన్ని గురించిన చర్చవచ్చింది. రామాయణంలో రాముడు భరతుడికి నమస్కారం చేసినట్లున్నదనీ, అలా నమస్కారం చెయ్యవచ్చునా? అనీ, వాల్మీకి మహర్షి యెందుకిలా వ్రాశాడనీ విమర్శించా రొకరు. దానికి తగిన సమాధానం ఇచ్చినట్లు గుర్తు లేదు.

కాశీలో ఉన్నప్పుడు సర్వశాస్త్రాలలోనూ మహా విద్వాంసులైన బాలకృష్ణ మిశ్ర గారితో ఎక్కువ పరిచయం వుండేది నేను 'నమస్కార' మంటే ఆయన 'మనస్కార' మనేవారు మొదట్లో నాకు ఆశ్చర్యమనిపించేది ఆయన నవ్వుతూ "మీ నమస్కారం వినయ విధేయతలను, నాయందలి గౌరవాన్ని సూచిస్తున్నది అది నా మనస్సుకు ఆకర్షకంగా ఉన్నది కాబట్టి "మనస్కారం" అన్నాను.' అని సమాధానం చెప్పేవారు. అధిక్షేపంగానో, నక్క వినయాలు చూపుతూనో పెట్టే వంకర దండాలు మనస్కారాలు కానేకావు.

నమస్కారమంటే ఏమిటనే ప్రశ్న చాలా చిన్న వయస్సులోనే నాకు కలిగింది. అప్పుడు గురువులను అడగ్గా "మీకంటే నేను తక్కువవాడను; నాకంటె మీరు గొప్పవారు అనే అభిప్రాయాన్ని సూచించే కరతలద్వయ సంయోగం— అంటే కేల్మోడ్పు"అని వారు వివరించారు అది ఎంతో సముచితంగా కానవచ్చింది. దీనినిబట్టి చూస్తే వయస్సుతో దీనికి సంబంధం ఉన్నట్లు తోచదు పెద్దవాళ్లు వయస్సులో చిన్నవాళ్లకి నమస్కరించడం తప్పా, ఒప్పా? అనే సందేహానికే అవకాశం లేదు.

పల్లెటూళ్లలో— అందులోనూ చదువు తక్కువ వారు "నమస్కారాలండీ!" అని చెప్పక "దండాలండీ" అని అంటారు. జాబుల్లో "అనేక దండములు పెట్టి వ్రాయునది" అని వ్రాస్తూ 'ఉంటారు దండమంటే దండప్రణామం అని అభిప్రాయం. అదే సాష్టాంగ నమస్కారం.

దండమంటే వంపులులేక సరిగా ఉన్న కర్ర దానిని నేలమీద పడవేసి ఉంటే అది పడుకున్నట్లు ఉంటుంది ఆ దండం వలెనే చేతులూ, కాళ్లూ, రొమ్ము, లలాటం, మున్నగు వాటిని నేలకు అనించి చేసే నమస్కారం దండప్రణామం అవుతుంది అది మామూలు నమస్కారం కంటె కొంత విశిష్టమైనది ఎక్కువ వినయ విధేయతలను వ్యక్తం చేస్తుంది.

వినయ విధేయతలనూ, గౌరవాన్నీ, భక్తినీ వెల్లడించే నమస్కృతులియే సరియైనవి అధిక్షేపం మొదలైన వాటిని సూచించేవి సరియైనవి కాదు ఏది యదార్థమో, ఏది కపటమైనదో ముఖంలోని భావాలను బట్టి గ్రహించడానికి అవకాశంఉంటుంది ★

సాకు ఈశ్వరుడు చెబుతూనే వున్నాడు. సినీతారగా మారడానికి యింకా స్నేహాలు పెంచుకోవాలని ఈశ్వరుడు నచ్చచెప్పగా, లతకూడా ఏదో ఆశతో విశృంఖలంగా, విచ్చలవిడిగా సినీ నిర్మాతలు, దర్శకులు అనబడే వారి కెందరికో తన యవ్వనం, సుఖం పంచి యిచ్చింది. చివరకు సినీమాలలో క్రొత్త పాత్రలకు ఆమె సరిపడలేదనే అభిప్రాయం వెలికి వచ్చింది. ఈశ్వరుడు కుదిర్చిన యింటి పోర్షనువారు అద్దెబాకీ నిలదీసి అడిగారు. విలాసాలకు అమ్ముడుపోయి, డబ్బు మితిమీరి ఖర్చుచేసి ఆరోగ్యానికి కళంకాలు తెచ్చుకుంది లత. చివరకు ఆమె మానసిక విచ్ఛిన్నస్థితి క్షయలా రూపొందిందని వార్త వెలువడింది.

ఒకరోజు కిషన్ ఆస్పత్రిలో లతనుచూసి శ్రీనివాసరావు ఆశ్చర్యపోయాడు. లత తనంతట తనే ముందుకు వచ్చి పలకరించింది. అందమైన ఆకారం రివటలా సన్నగా మారిపోయింది. కండ్లు గుంటలు కట్టి లోనికి పోయాయి. పేలవంగా నవ్వింది. శ్రీనివాసరావుకి అర్థం అయింది— స్నేహితుడు కిషన్‌కి గట్టిగా చెప్పాడు— ఆమెకు మంచి మందులిమ్మని— తాను ఖర్చు భరిస్తానని కూడా. లత సన్నగా బలహీనంగా నవ్వింది. ఎక్కడ వుంటున్నది లత చెప్పలేదు— శ్రీనివాసరావు అడిగినా, ఎప్పుడైనావచ్చి కన్పిస్తానంది అంతే—

ఆ రోజు ప్రొద్దున్నే లేవకుండానే కిషన్ ఆరుగంటలకే ఫోన్ చేసాడు. చూడాలంటే తక్షణం ఘోషామహల్‌కి వెళ్లి లతనుచూడమన్నాడు. ఎడ్రసు తీసుకొని వెళ్లాడు శ్రీనివాసరావు తక్షణం. అక్కడికి చేరగానే లత మంచానికి బల్లిలా అంటిపెట్టుకుని వుంది. అక్కగారు, ముగ్గురు పిల్లలతో ఆమెను చుట్టుముట్టారు పిల్లల గోల— లత కళ్లు బలవంతంగా తెరిచింది ఎదురుగా శ్రీనివాసరావును చూసి పేలవంగా నవ్వింది— దగ్గరగా రమ్మని పిలిచింది—

"వీళ్ళు నా పిల్లలు " లత మాటలు పెకలటంలేదు. అక్కవైపు చూసింది

"నన్ను క్షమించండి" శ్రీనివాసరావు వైపు చూసింది ఆఖరి చూపుగా! ఆమె శ్వాస తెగిపోయింది శ్రీనివాసరావు కన్నీటి చారలు హృదయాన్ని తడిపివేశాయి శ్మశానానికి వెళ్లి ఆమె దహనం దగ్గరుండి జరిపించాడు

జీవితంలో వెలుగు పొందవలసిన లత పొరపాటు భ్రమల వలలోపడి చితికి ఆహుతి అయి అగ్నికీలల మెరుపుల్లో ఆరిపోయింది— శ్రీనివాసరావు నిట్టూర్చాడు.